# ECHO OF HIS CALL

## ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

1969 TO 2029 — ECHO OF HIS CALL — SINCE 1969

*India's National Spiritual Newspaper* ₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

**Vol. XXXI** YEAR OF OUR LORD JESUS CHRIST, 2026 OCTOBER **No. 11**


## THE HOLY BIBLE

Please memorize this portion

యోహాను సువార్త 1:1-10

1. ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్దనుండెను, వాక్యము దేవుడై యుండెను.
2. ఆయన ఆదియందు దేవునియొద్ద ఉండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను,
3. కలిగియున్నదేదియు ఆయన లేకుండ కలుగలేదు.
4. ఆయనలో జీవముండెను, ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను.
5. ఆ వెలుగు చీకటిలో ప్రకాశించుచున్నది గాని చీకటి దాని గ్రహింపకుండెను.
6. దేవునియొద్దనుండి పంపబడిన యొక మనుష్యుడు ఉండెను, అతని పేరు యోహాను.
7. అతని మూలముగా అందరు విశ్వసించునట్లు అతడు ఆ వెలుగునుగూర్చి సాక్ష్యమిచ్చుటకు సాక్షిగా వచ్చెను.
8. అతడు ఆ వెలుగైయుండలేదు గాని ఆ వెలుగునుగూర్చి సాక్ష్యమిచ్చుటకు అతడు వచ్చెను.
9. నిజమైన వెలుగు ఉండెను, అది లోకములోనికి వచ్చుచు ప్రతి మనుష్యుని వెలిగించుచున్నది.
10. ఆయన లోకములో ఉండెను, లోకమాయన మూలముగా కలిగెను గాని లోకమాయనను

# ప్రకాశించుటకు మీరు పిలువబడ్డారు!

**YOU ARE CALLED TO SHINE!**

సిస్టర్ ఏంజలిన్



నా ప్రియమైన ప్రతిధ్వనించు పిలుపు విస్తరించబడిన కుటుంబమునకు నా ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు అమూల్యమైన నామములో మీకు శుభములు తెలియజేయుచున్నాను.

భారతదేశములో, దీపావళి మాసము చాలా ప్రత్యేకమైనది. దేశమంతట మరియు ప్రపంచమంతట దీపముల పండుగను మిలియన్ల ప్రజలు జరుపుకుంటారు, చీకటి మీద వెలుగు విజయమును సాధించినది అనే సాంప్రదాయముతో ముడిపడియున్న ఉత్సవము.

ప్రపంచమంతట ఉన్న భారతీయులు దీపావళిని జరుపుకొనుటను నేను చూచినప్పుడు, అంతకంటే ఎంతో గొప్పదైన ఒక వెలుగు గురించి ఆలోచించకుండా నేను ఉండలేకపోతున్నాను - అది లోకమునకు వెలుగైన ప్రభువైన యేసుక్రీస్తు. మన కన్నులు తెరచుటకు అంధకారములోనికి, నిరీక్షణ లేని స్థితిలో నిరీక్షణను తీసుకొని రావడానికి, చీకటిలోనుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి నడిపించడానికి ఆయన ప్రవేశించాడు.

క్రీస్తు వెలుగు చీకటిలో ప్రకాశించినప్పుడు!

సృష్టిలో దేవుడు పలికిన మొట్టమొదటి మాటలు:

వెలుగు కలుగును గాక.... ఆదికాండము 1:3

ఆదికాండము 1:1-4 తెలియజేయునదేమనగా సృష్టి నిరాకారముగాను మరియు శూన్యముగా, చీకటి అగాధ జలములమీద కమ్మియుండెను, అయినప్పటికీ చీకటి కథ యొక్క ముగింపు కాదు. దేవుడు మాట్లాడినప్పుడు, వెలుగు చీకటిలోనికి ప్రవేశించెను.

తరువాయి భాగము 3వ పేజీలో


ప్రతిధ్వనించు పిలుపు



క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!

ప్రతిరోజు పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారిచేత

2 నిమిషముల వర్తమానము!

ఇంగ్లీషు, హిందీ భాషలలో- 1 AM

తమిళము మరియు తెలుగు భాషలలో - 2 AM

మరియు

తమిళము మరియు ఇంగ్లీషు వర్తమానము మరియు ప్రార్థన

ఆదివారము 8:30 మరియు 6 PM

మీరు ఆశీర్వదించబడినట్లయితే దయచేసి సబ్‌స్క్రైబ్ చేయండి మీరు ప్రేమించే మరియు అక్కరలోనున్నవారికి షేర్ చేయండి.

# ECHO OF HIS CALL - (Marching towards 60th year)

## from your dearly beloved brother...



> కాబట్టి నా నామము యెహోవా అని వారు తెలిసికొనునట్లు
> నేను ఈ సారి వారికి అనుభవము కలుగజేతును, నా బలమును
> నా శౌర్యమును ఎంతటివో వారికి తెలియజేతును.
> యిర్మీయా 16:21.



### మా మిషన్ విధానము

అది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధించబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.

HON. EDITOR-IN-CHIEF
Rev. Dr. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.
EX MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.
GENERAL MANAGER
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.
ADMINISTRATION
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech, M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)
EDITORIAL BOARD
Sis. Sajini Cherian
Rev. Dr. J. John Rajarathnam, B.E.S., B.D., M.Th.
Rev. Dr. K.R. Rajasekaran
Adv. N. Balaji, B.Com., M.L.

EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293
Cell : (+91) 98410 71852, 98412 71858
E.MAIL
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in
WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.org
YOUTUBE CHANNEL
Echo of His Call

ప్రభువునందు ప్రియులారా,

ప్రపంచములో వివిధ ప్రదేశములలో నివసించుచున్న దేవునిచేత పిలువబడిన మా ప్రియమైన సహోదరులు మరియు సహోదరీమణులను గురించి ఆలోచించి మరియు శుభములు తెలియజేయుటము అనేది ఎంత గొప్ప సంతోషము! దూరప్రాంతము, భాష, లేక పరిస్థితులతో సంబంధము లేకుండ, ప్రభువునందు ఈ విధముగా ఐక్యత కలిగియుండు భాగ్యము కొరకు మేము ఎంతగానో కృతజ్ఞులమై యున్నాము.

దీనదశతో కూడిన ప్రారంభము

అప్పుడు, వెల్లాలైకోరమ్ అనే ఒక చిన్న గ్రామములో నెయ్యూరు సి. యస్. ఐ సంఘము వద్ద గుడ్ న్యూస్ ప్రేయర్ బ్యాండ్ అనే పేరుక్రింద ప్రతిధ్వనించు పిలుపు 1969 ఆగస్టు 10వ తేదిన దీనదశలో ప్రారంభమయినది. ఇది కొంత మంది యౌవన పురుషులు మరియు స్త్రీలతో ప్రారంభమయినది, వీరు ప్రభువైన యేసుక్రీస్తును అంగీకరించకుండ నశించిపోతున్న మరియు ఆయననుండి వేరైన కారణముగా నిత్యనరకాగ్నికి వెళుచున్న స్త్రీ, పురుషుల పట్ల యథార్థమైన భారము మరియు దర్శనమును కలిగియుండిరి.



నేను ఇంకను యౌవనస్థుడిగానే ఉన్నప్పుడు ఇది చోటుచేసుకున్నది. మన ప్రభువైన యేసుక్రీస్తు తన అమూల్యమైన రక్తమును కార్చి మన కొరకు తన ప్రాణమును పెట్టిన కల్వరి అనే స్థలము నుండి వచ్చిన పిలుపునకు లోబడిన ఈ యౌవనస్థుల సమర్పణ మరియు విధేయతను దేవుడు నిజముగా ఘనపరచాడు.

సంవత్సరములు గడిచేకొలది, దీనదశతో ప్రారంభము ప్రతిధ్వనించు పిలుపుగా అభివృద్ధి చెందినది, ఈ పేరు దేవునిచేత ఇవ్వబడినదని మేము విశ్వసించుదుము. ప్రపంచములోని అనేక భాగములకు దీని శాఖలు విస్తరించునట్లుగా ప్రభువు కృపచేత ఈ పరిచర్యను బలపరచాడు, ఈ పరిచర్య భారతదేశము, శ్రీలంక, మలేషియా, సింగపూర్, ఇండోనేషియా, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, యునైటెడ్ స్టేట్స్, కెనడా, స్కాట్లాండ్, లండన్ మరియు యునైటెడ్ కింగ్‌డమ్‌లోని ఇతర భాగములు మరియు ఇతర ప్రదేశములలో విస్తరించినది.

మన ప్రభువైన యేసుక్రీస్తు నిజముగా గొప్పవాడు కాదా?

మా శాఖలు విస్తరించుటకు ప్రభువు మమ్ములను బలపరచడము మాత్రమే కాదు, సేవా పరిచర్య యొక్క వివిధ మార్గాల ద్వారా వేలమందికి ఆశీర్వాదకరముగా ఉండుటకు మార్గముగా ఈ పరిచర్యను అభివృద్ధిలోనికి తీసుకొని వచ్చాడు. వివిధ పరిచర్యలు.

- 16 భాషలలో ప్రతిధ్వనించు పిలుపు పత్రిక ప్రచురించబడుచున్నది
- మూడు భాషలలో నెహెమ్యా బైబిల్ కళాశాలలు
- సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల - గ్రామ ఇంగ్లీషు ఉన్నత పాఠశాల
- 2 భాషలలో వేదాంత కరస్పాండెన్స్ కోర్సులు
- 3 భాషలలో బైబిల్‌కోర్ బేసిక్ బైబిల్ కోర్సులు
- పలుభాషలలో మిషన్ సంఘములు
- సువార్త ముద్రణా యంత్రము
- శిక్షణా కార్యక్రమములు
- సమాజ కార్యక్రమములు

దేవుని రాజ్య అభివృద్ధి కొరకై అనేక ఇతర పరిచర్యలు జరుగుచున్నాయి.

## కొర ప్రాణముతో వదిలివేయబడిన ఒక వ్యక్తి



యెరూషలేము నుండియెరికో పట్టణమునకు ప్రయాణము చేయుచున్న ఒక వ్యక్తి గురించి మన ప్రభువైన యేసుక్రీస్తు మాట్లాడాడు. ఈ వ్యక్తి దొంగల చేతికి చిక్కాడు. వారు అతని బట్టలు దోచుకొని, అతని కొట్టి కొరప్రాణముతో విడిచిపోయిరి. అయినప్పటికి కథ ఇక్కడితో ముగింపబడలేదు. మంచి సమరయుడు అతనిని చూచి, అతనిమీద కనికరపడి, అతడు పడియున్న చోటికి వచ్చి, అతని గాయములు కట్టి, అతని పట్ల జాగ్రత్త తీసుకున్నాడు.

ఆదే విధముగా, ఆత్మ సంబంధముగా గాయపడినవారిని, విరిగిన మనస్సు కలిగినవారిని, తిరస్కరింపబడినవారిని మరియు నిరీక్షణ లేకుండ విడువబడిన ప్రజలు అను మొదలగువారిని చేరు బాధ్యతను ప్రభువు మనకు అప్పగించాడు. ఈ పిలుపు బ్రహ్మాండమైన భారము మరియు గొప్ప బాధ్యతను కూడ కలిగియున్నది.

## భారము మరియు యుద్ధము

ఈ విషయములో, మా భుజములమీద పరిపాలన బాధ్యతలు మరియు భారము యొక్క తీవ్రతను మీరు అర్థము చేసుకోవాలని మేము కోరుకొనుచున్నాము.

అనేక సార్లు, దేవుడు మనుష్యులందరి భారమును మామీద మోపాడని మేము యథార్థముగా భావిస్తాము, అయినప్పటికీ, ప్రతి కాలములో, ఆయన మనలను కాపాడుచున్నాడు, బలపరచుచున్నాడు, మరియు మనము ఎదుర్కొను పలురకములైన వేరు వేరు పరిస్థితుల ద్వారా మనతో నడుస్తున్నాడు.

మేము శత్రువునుండి సవాళ్లను ఎదుర్కొనుచున్నాము, ప్రత్యేకముగా సువార్త వ్యతిరేకింపబడుచున్న స్థలములలో సేవకులముగా, మేము రోగమును, ఆర్థిక ఒత్తిడులను, నిరుత్సాహములను, అభద్రతా భావమును మరియు సత్యమును వ్యతిరేకించు ప్రజలనుండి కష్టములు లేవనెత్తబడుచున్నాయి. కొన్ని సమయములలో ప్రయాణము అధిక భారము కలిగినదిగా భావించుచున్నాము.

అయినప్పటికీ, ఈ పరిస్థితులన్నిటికీ పైగా, మేము మా విశ్వాసముమీద స్థిరముగా నిలుచుచున్నాము మరియు ప్రతి పరిస్థితిలో మనలను నడిపించడానికి, బలపరచడానికి, మనలను నడిపించడానికి ప్రభువైన యేసుక్రీస్తు మనతో ఉన్నాడని ప్రకటించుచున్నాము.

ప్రభువైన యేసుక్రీస్తు యొక్క అమూల్యమైన రక్తము ద్వారా శత్రువుమీద మనము విజయమును సాధించుచున్నాము మరియు దేవుడు మాకు ఇచ్చిన సాక్ష్యము ద్వారా.

వారు గొఱ్ఱెపిల్ల రక్తమునుబట్టియు, తామిచ్చిన సాక్ష్యమును బట్టియు వానిని జయించియున్నారు గాని మరణము వరకు తమ ప్రాణములను ప్రేమించినవారు కారు. ప్రకటన 12:11.

పరిచర్య అనేక యుద్ధములను ఎదుర్కొనవచ్చును, అయితే మన నిశ్చయత ప్రభువునందు నిలిచియున్నది. మనలను పిలిచినవాడు నమ్మదగినవాడు, తన ఉద్దేశముల ప్రకారము ముందుకు మనలను నడిపించుటకు మేము ఆయనయందు విశ్వసించుచున్నాము.

మేము మీ భాగస్వామ్యమును కోరుకొనుచున్నాము!

తుదకు, దేవుడు మాకు అప్పగించిన దర్శనమును మరొక స్థాయికి తీసుకొని వెళ్లుటకు మేము వెదకుచుండగా మీ భాగస్వామ్యమును ఆసక్తితో కోరుకొనుచున్నాము.

నిజముగా, మేము ఓటములను, అపాయములను, ఆర్థిక అక్కఱలను, అనిశ్చయతలను మరియు అనేక ఇతర సవాళ్లను ఎదుర్కొనుచున్నాము. కాబట్టి ప్రార్థనలో మరియు సహకారములో మాతో నిలిచే దైవ జనులు మరియు దైవజనురాండ్లు మాకు అవసరమై యున్నారు. ఈ గొప్ప రాజ్య అభివృద్ధిలో మీరి సహకారము అవసరము.

మీరు మా కొరకు ప్రార్థిస్తూ మరియు ప్రభువు మిమ్ములను నడిపించిన విధముగా మీ సహాయమునేదైన చేతని అందించండి.

మీ ప్రార్థనలు, ప్రోత్సాహము, సహవాసము, మరియు ఆదరణ సంబంధమైన సహకారము అనునవి మాకు ఎంతో విలువైనవి. కలసి, ప్రభువైన యేసుక్రీస్తు యొక్క రక్షణ వర్తమానమును విననివారికి సువార్తను తీసుకొని వెళ్లుటలో ముందుకు వెళదాము.

దేవుడు మిమ్ములను సమృద్ధిగా ఆశీర్వదించును గాక!

క్రీస్తుయేసునందు, మీ సేవకుడు,

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్,
E.mail : sam@echoofhiscall.org

### 1వ పేజి తరువాయి భాగము

వెలుగు కమ్మని దేవుడు పలుకగా, వెలుగు కలిగెను. ఆదికాండము 1:3.
మన జీవితములలో దేవుని కార్యము యొక్క చిత్రము ఎంతటి శక్తివంతమైనది!
అంధకారలోకము, తికమక, పాపము మరియు శిక్ష అనే వాటితో లోకము నిండియున్నప్పుడు ప్రభువైన యేసుక్రీస్తు ఈ లోకమునకు వచ్చాడు. అతని మరణము మరియు పునరుత్థానము ద్వారా, ఆయన నూతన జీవమును, నిరీక్షణను, విమోచనను మరియు మానవజాతికి రక్షణను తీసుకొని వచ్చాడు.

చీకటి నిలిచియున్న ప్రదేశములో, దేవుడు వెలుగు కమ్మని పలికాడు.




### అత్యంత ప్రాముఖ్యమైన గమనిక!

భవిష్యత్తులో ప్రతిధ్వనించు పిలుపు తపాలా పంపకములో అనివార్యమైన అంతరాయములు కలుగవచ్చును. ఎటువంటి అంతరాయము కలుగకుండ ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను నిరంతరము పొందుకొనుటకు మీరు కోరుకున్నట్లయితే, దయచేసి మీ పేరు, చిరునామా, ఈ-మెయిల్ మరియు వాట్సాప్ నంబర్ అను మొదలగువాటిని ఉత్తరము, ఈ- మెయిల్, ఫోన్ కాల్ లేక యస్ యమ్ యస్ లేక వాట్సాప్ వర్తమానము ద్వారా వెంటనే పంపించుము.

మీ సహకారము మీకు చక్కగా సేవచేయుటానికి సహాయపడుతుంది!

మా చిరునామా :
ప్రతిధ్వనించు పిలుపు
10, మహమ్మద్ అబ్దుల్లా రెండవ వీధి, చేపాక్, చెన్నై- 600 005, ఇండియా
సెల్: ( + 91) 98412 71858/ 98410 71858 E.mail: sam@echoofhiscall.org

అదే విధముగా, ప్రభువైన యేసుక్రీస్తు మన జీవితములలో తన వెలుగును పలికినప్పుడు, చీకటికి అంతిమ విజయము ఉండదు.

మన కుటుంబములకు నిరీక్షణ ఉన్నది
మన పిల్లలకు నిరీక్షణ ఉన్నది
మన వివాహములకు నిరీక్షణ ఉన్నది
మన పరిచర్యలకు నిరీక్షణ ఉన్నది
మన భవిష్యత్తుకు నిరీక్షణ ఉన్నది

పరిస్థితులు ఎంత చీకటిగా కనిపించినప్పటికీ, దేవుని నోట నుండి వచ్చు ఒక్క మాట సమస్తమును మార్చివేయును.

## దేవుడు వెలుగైయున్నాడు- మరియు ప్రకాశించుటకు మనము పిలువబడ్డాము!

యోహాను సువార్త 1:1-5 వచనములు మనలను ప్రారంభమునకు నడిపించి ప్రభువైన యేసుక్రీస్తుయొక్క నిత్య దైవత్వమును బయలుపరుస్తుంది.

ఆయనలో జీవముండెను; ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను. ఆ వెలుగు చీకటిలో ప్రకాశించుచున్నది గాని చీకటి దాని గ్రహింపకుండెను. యోహాను 1:4-5.

అపొస్తలుడైన యోహాను ప్రకటించుచున్నదేమనగా.

... దేవుడు వెలుగైయున్నాడు ఆయనయందు చీకటి ఎంత మాత్రమును లేదు. - 1 యోహాను 1:5.

అయితే ప్రభువైన యేసుక్రీస్తుయొక్క అనుచరులుగా ఉండుట అనేది అసాధారణమైనది.

ప్రభువైన యేసుక్రీస్తు తానే ఈ విధముగా చెప్పాడు.

మీరు లోకమునకు వెలుగైయున్నారు... - మత్తయి 5:14

కొద్దిసేపు అది దాని గురించి ఆలోచించండి. దేవుడు వెలుగైయున్నాడు,

ప్రభువైన యేసుక్రీస్తు లోకమునకు వెలుగైయున్నాడు.

ఈ లోకములో తన వెలుగును ప్రకాశింపజేయుమని ఆయన మనలను పిలిచాడు.

ఎంతటి గొప్ప అవకాశము!

మనము వెలుగునకు మూలము కాదు, ఆయన వెలుగును ప్రతిబింబింపజేయుటకు పిలువబడ్డాము. వెలుగు మనలో ప్రారంభము కాదు. అది ప్రభువైన యేసుక్రీస్తునుండి వస్తుంది మరియు సమర్పించుకున్న జీవితముల ద్వారా ప్రకాశిస్తుంది.

సాధనములుగా సాధారణ ప్రజలను ఉపయోగించుటకు దేవుడు ఏర్పరచుకున్నాడు వీరి ద్వారా ఆయన అసాధారణమైన వెలుగు కనిపించాలి. మనలో మరియు మన ద్వారా పనిచేయుటకు మనము ప్రభువైన యేసుక్రీస్తును అనుమతించినప్పుడు, ఇతరులు మన మాటల ద్వారా, మన క్రియల ద్వారా, మన ప్రవర్తన ద్వారా, జీవితము పట్ల మనము స్పందించు విధము అను మొదలగువాటి ద్వారా ఆయనను గురించి తెలుసుకుంటారు.

కాబట్టి, ఈ చీకటి ప్రపంచములో ఆయన వెలుగు యొక్క ప్రతినిధులుగా మననుండి దేవుడు ఏమి కోరుకుంటున్నాడు?

## 1. వెలుగు చీకటిలో ప్రకాశించుచున్నది

వెలుగు చీకటిలో ప్రకాశించుచున్నది గాని చీకటి దాని గ్రహింపకుండెను. యోహాను 1:5.

వెలుగు యొక్క మొదటి మరియు స్పష్టమైన లక్షణము ఏమిటనగా. వెలుగు ప్రకాశించును.

ఎక్కడ వెలుగు అత్యంత స్పష్టముగా ప్రకాశిస్తుంది? చీకటిలో.

ఎక్కడైతే అప్పటికే ప్రకాశవంతముగా మరియు అన్ని చక్కగా ఉన్నాయో అటువంటి స్థలములలో మనలను ఉంచుటకు దేవుడు మనలను పిలువడు. ఆయన తరచుగా చీకటి ఎక్కడైతే ఉన్నదో అక్కడికి మనలను పంపించును అప్పుడు ఆయన వెలుగు మన ద్వారా బయలుపరచబడుతుంది.

కొన్నిసార్లు మనం అందరి దృష్టిని ఆకర్షించాలని లేదా ప్రశంసలు పొందాలని కోరుకుంటాము. మనము అన్ని సౌకర్యములు కలిగిన పరిస్థితులను, అనుకూలమైన పరిస్థితులను, సమాధానకరమైన సంబంధములను, మరియు సులువైన కాలములను కోరుకుంటాము.

అయితే చీకటి మధ్యలో అత్యంత కష్టతరముగా కనిపించే ఆ స్థలములోనే - దేవుడు మనలను అత్యంత శక్తివంతముగా ఉపయోగించుటకు ఉద్దేశము కలిగియున్నాడు.

దేవుడు మిమ్ములను కష్టతరమైన పని స్థలములో ఉంచియున్నాడేమో కాబోలు.

మీ కుటుంబములోనే మీరు సవాళ్లను ఎదుర్కొనుచున్నారేమో.

బహుశా మీరు మీ పరిచర్యలో ఒక సవాలుతో కూడిన లేదా కష్టతరమైన కాలాన్ని ఎదుర్కొంటున్నారు కావచ్చు.

బహుశా మీరు మీ భవిష్యత్తును గురించి అనిశ్చయతను ఎదుర్కొనుచున్నారేమో.

చీకటి స్థలమును తృణీకరించవద్దు.

అదే స్థలములోనే దేవుడు మీ వెలుగు ఎక్కువగా ప్రకాశించాలని కోరుకొనుచున్నాడేమో.

మీకా 7:8 సెలవిచ్చునదేమనగా:

...నేను అంధకారమందు కూర్చున్నను యెహోవా నాకు వెలుగుగా ఉండును.

మనము చీకటిలో కూర్చుండు పరిస్థితులు రావచ్చును, అయితే అక్కడ కూడ, దేవుడు మన వెలుగుగా నిలిచియుంటాడు.

కీర్తనలు 18:28 ప్రకటించునదేమనగా:

నా దీపము వెలిగించువాడవు నీవే

నా దేవుడైన యెహోవా చీకటిని నాకు వెలుగుగా చేయును.

మరియు కీర్తనలు 23:4 మనకు జ్ఞాపకము చేయునదేమనగా:

గాఢాంధకారపు లోయలో నేను సంచరించినను ఏ అపాయమునకు భయపడను, నీవు నాకు తోడైయుందువు.

నా ప్రియమైన సహోదర మరియు సహోదరి, ఈ రోజు చీకటిచేత చుట్టబడియుండుట మిమ్మును మీరు కనుగొనియున్నట్లయితే, అధైర్యపడవద్దు. దేవుడు మీతో ఉన్నాడు.

మీరు లోయ ద్వారా నడుచుచు ఉండవచ్చును, అయితే మీరు దాని ద్వారా ఒంటరిగా నడువడము లేదు.

దీనిని జ్ఞాపకము చేసుకొనుము. మనము చీకటిగా మారుట ద్వారా దానిని జయించలేము.

చీకటి గదిలో వెలుగును మనము ప్రకాశింపజేసినప్పుడు, చీకటిని భౌతికముగా తీసివేయవలసిన అవసరము లేదు. అది కేవలము వెలుగు సన్నిధిలో నుండి అదృశ్యమై పోతుంది.

చీకటి వెలుగునకు దారిని ఇవ్వవలసినదే.

కాబట్టి నిరంతరము ప్రకాశించుము!

## 2. చీకటి వెలుగును జయించలేదు!

చీకటి శక్తివంతముగా కనిపించవచ్చును. అది భయపెట్టే విధముగా కనిపించవచ్చు. అది భవిష్యత్తును అనిశ్చయతగా కనిపించునట్లు చేయును మరియు మనలో భయము పుట్టుటకు కారణము అవ్వవచ్చును.

అయితే చీకటికి ఒక పరిమితి ఉన్నది.

అది వెలుగును జయించలేదు.

యోహాను 1:5 ప్రకటించునదేమనగా:

వెలుగు చీకటిలో ప్రకాశించుచున్నది గాని చీకటి దాని గ్రహింపకుండెను.

తరువాయి భాగము 6వ పేజీలో

GREAT COMMISSION PARTNERS

ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుటకు (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుటకు (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## అక్టోబర్ 19 2026 నుండి 2026 నవంబర్ 18వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## ✝ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

అక్టోబర్ 19. 2026 ఆగస్టు 10వ తేదిన ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యలు 58వ సంవత్సరములో ప్రవేశించుటకు మమ్ములను బలపరచుటలో ఆయన కృపాశీర్వాదములను బట్టి.

అక్టోబర్ 20. 58వ సంవత్సరములోనికి మేము ప్రవేశించుటకు గుర్తుగా కన్వెన్షన్ కార్యక్రమమును నిర్వహించుటకు మమ్ములను బలపరచుటలో ఆయన సహాయము మరియు కృపను బట్టి.

అక్టోబర్ 21. ఇతర పరిచర్యలకు కూడ సహకారమును అందించుటలో మమ్ములను బలపరచుటలో దేవుని ఏర్పాటు మరియు కృపను బట్టి.

అక్టోబర్ 22. వేదాంత సెమినార్లను క్రమముగా నిర్వహించుటకు దేవుడు మమ్ములను బలపరచినందుకు.

అక్టోబర్ 23. 1969వ సంవత్సరమునుండి నమ్మకముగా కొనసాగుచున్న మాసపత్రిక పరిచర్యకు మా సమర్పణమీద దేవుని సమృద్ధియైన ఆశీర్వాదములను బట్టి.

అక్టోబర్ 24. మా పనివారి కుటుంబములమీద దేవుని సమృద్ధియైన ఆశీర్వాదములనుబట్టి.

అక్టోబర్ 25. మా భాగస్వాములు మరియు వారి కుటుంబములంతటిమీద దేవుని కృప మరియు నమ్మకత్వమును బట్టి.

అక్టోబర్ 26. సువార్తతో సువార్త వినని ప్రజలను చేరుటలో మమ్ములను బలపరచుటలో దేవుని కృపా నడుపుదలనుబట్టి.

అక్టోబర్ 27. మా ప్రధాన సంఘము మరియు శాఖ సంఘములలో నూతన విశ్వాసులు ప్రవేశించుచున్నందుకు దేవుని ఆశీర్వాదమును బట్టి.

అక్టోబర్ 28. మహాబలిపురములోని జీసస్ దిమన్ చర్చినందు ఆగస్టు 15నందు నిర్వహించిన ప్రత్యేక పురుషుల కూటికమీద దేవుని ఆశీర్వాదములను బట్టి.

అక్టోబర్ 29. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, నెహెమ్యా బైబిల్ కళాశాల మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సులమీద దేవుని ఆశీర్వాదములను బట్టి.

అక్టోబర్ 30. మా ప్రధాన సంఘములో నిర్వహించిన స్త్రీల పరిచర్యను ఆశీర్వదించినందుకు.

అక్టోబర్ 31. పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబ సభ్యులమీద దేవుని సమృద్ధియైన ఆశీర్వాదములను బట్టి.

నవంబర్ 01. మా ఆర్థిక మరియు ఆత్మీయ అక్కఱలను గత నెలయంతయు తీర్చుటలో దేవుని నమ్మకత్వమును బట్టి.

నవంబర్ 02. మా ఉపసంపాదకులు మరియు వారి కుటుంబములమీద దేవుని ఆశీర్వాదములను బట్టి.

నవంబర్ 03. ప్రపంచములోని దేశాలు మరియు ప్రజలమీద దేవుని కాపుదల, కనికరము మరియు కృపను బట్టి.

## ✝ వీటి కొరకు ప్రార్థించుము.....

నవంబర్ 04. మత్తు పదార్థములు మరియు మాదకద్రవ్యాల వ్యసనముల నుండి యౌవనులు మరియు పిల్లల కాపుదల కొరకు

నవంబర్ 05. ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యలలో సేవించుటకు సమర్పణ కలిగిన సిబ్బందిని అనుగ్రహించులాగున.

నవంబర్ 06. మా సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాలలోని విద్యార్థుల ఆత్మీయ అభివృద్ధి క్రమశిక్షణ, సమర్పణ కొరకు

నవంబర్ 07. ప్రకృతి విపత్తులకు వ్యతిరేకముగా దేవుని కాపుదల కొరకు.

నవంబర్ 08. అన్ని రాష్ట్రాలు మరియు దేశాలమధ్య ఐక్యత, సమాధానము మరియు సామరస్యము కొరకు.

నవంబర్ 09. ప్రపంచ ప్రజల క్షేమము, కాపుదల కొరకు.

నవంబర్ 10. భారతదేశమంతట సువార్త వినని ప్రజలను సువార్తతో చేరుటకు దేవుని కృప మరియు బలమును మాకు అనుగ్రహించులాగున.

నవంబర్ 11. మా సీనియర్ పాస్టర్, యస్. శ్యామ్ సెల్వ రాజ్, మరియు ఆయన కుటుంబము మంచి ఆరోగ్యము, బలము మరియు దేవుని కాపుదల కొరకు.

నవంబర్ 12. ప్రపంచమంతట పిల్లల అపహరణ నిర్మూలించబడునట్లు మరియు దుర్బలమైన పిల్లల కాపుదల మరియు పునరుద్ధరణ కొరకు.

నవంబర్ 13. అన్ని క్రైస్తవ సంస్థలు మరియు సంఘములమీద దేవుని ఆశీర్వాదము మరియు కాపుదల కొరకు.

నవంబర్ 14. క్రైస్తవ పరిచర్యల ద్వారా గొప్ప సూచకక్రియలు మరియు అద్భుతకార్యముల కొరకు.

నవంబర్ 15. విశ్వాసులందరి మనోనేత్రములను దేవుడు నిరంతరము తెరుస్తు, వారికి ఆత్మసంబంధమైన గ్రహింపును, బుద్ధిని మరియు వివేకమును అనుగ్రహించులాగున.

నవంబర్ 16. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల యొక్క విద్యార్థులు, దేవుడు వారి చదువులను ఆశీర్వదించి, వారికి బుద్ధిని మరియు గ్రహింపును అనుగ్రహించి వారి జీవితములలోని ప్రతి విషయములో వారిని నడిపించులాగున.

నవంబర్ 17. స్త్రీలు మరియు పిల్లల పట్ల దైవిక కాపుదల కొరకు.

నవంబర్ 18. ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యల కొరకు అవసరమైన ఆర్థిక వనరుల విషయములో దేవుని కృపా ఏర్పాటు కొరకు.

4వ పేజీ తరువాయి భాగము

గది ఎంత చీకటిగా ఉన్నప్పటికీ, వెలుగు ప్రవేశించగానే చీకటి దాని ప్రభావమును కోల్పోవుతుంది.

లోకమునకు వెలుగుగా ఉండుటకు ప్రభువైన యేసుక్రీస్తు పిలిచాడు. అయినప్పటికీ మన జీవితములలో కొన్ని సమయములలో మన చుట్టు ఉన్న సమస్తముపై ఛాయ అలుముకున్నట్లుగా పరిస్థితులు కనిపిస్తాయి.

అది వైద్యుని నివేదికయై ఉండవచ్చును

అది ప్రభుత్వ నిర్ణయమై ఉండవచ్చును.

అది కష్టతరమైన కుటుంబ పరిస్థితియై ఉండవచ్చును.

అది ఆర్థిక ఒత్తిడియై ఉండవచ్చును.

అది తిరస్కారమై ఉండవచ్చును.

అది ఒంటరితనమై ఉండవచ్చును.

అది గందరగోళము, అనిశ్చితియై ఉండవచ్చును, లేక భవిష్యత్తును గురించిన భయమై ఉండవచ్చును.

అయితే దీనిని స్పష్టముగా వినుము:

చీకటిది అంతిమ విజయము కాదు.

ప్రభువైన యేసుక్రీస్తుతో సంబంధము కలిగి ఎప్పుడైతే నిలిచియుంటామో, మన వెలుగునకు ఆధారముతో సంబంధము కలిగి మనము నిలిచియుంటాము.

శక్తికి గల ఆధారముతో సంబంధమును కోల్పోయినట్లయితే దీపము నిరంతరము ప్రకాశించలేదు. అదే విధముగా, ప్రభువైన యేసుక్రీస్తుతో మన సంబంధము చల్లగా లేక దూరముగా ఉండుటకు పెరిగినట్లయితే మనము ప్రభావవంతముగా ప్రకాశించలేము.

ప్రభువైన యేసుక్రీస్తుతో మన సంబంధము అనేది చాలా ప్రాముఖ్యమైనది మరియు ఇది మన బలము.

మన ప్రార్థనా జీవితము చాలా ప్రాముఖ్యమైనది.

దేవుని వాక్యముతో మన సంబంధము అనేది చాలా ప్రాముఖ్యమైనది.

ప్రభువైన యేసుక్రీస్తుతో మన సహవాసము అనేది చాలా ప్రాముఖ్యమైనది.

పరిశుద్ధాత్మమీద మనము ఆధారపడుట అనేది చాలా ప్రాముఖ్యము.

ఆధారముతో సంబంధము లేకుండ మనము జీవించుటకు శత్రువు ఇష్టపడతాడు. ఏలయనగా ప్రభువైన యేసుక్రీస్తుతో సంబంధము లేకుండ ఒక విశ్వాసి జీవిస్తే అత్యసంబంధమైన ప్రభావముతో ప్రకాశించుటకు ఇబ్బంది పడతాడని సాతాను ఎరుగును.

అయితే మనము ప్రభువునందు నిలిచియున్నట్లయితే, ఆయన వెలుగు మన ద్వారా ప్రకాశించుటకు కొనసాగుతుంది.

కాబట్టి, విశ్వాసముతో మనము ప్రకటిద్దాము:

నా ఆలోచనలమీద చీకటికి ఎంత మాత్రము అధికారములేదు.

నా భవిష్యత్తుమీద చీకటికి ఎంత మాత్రము అధికారములేదు.

నా కుటుంబముమీద చీకటికి ఎంతమాత్రము అధికారములేదు.

నా పిలుపుపై చీకటికి ఎంత మాత్రము అధికారములేదు.

నా పరిచర్యపై చీకటికి ఎంత మాత్రము అధికారములేదు.

ప్రకాశించుటకు నన్ను బలపరచు వెలుగుగా నాయందు ప్రభువైన యేసుక్రీస్తు ఉన్నాడు! ఆమేన్!

## 3. ఈ కాలములో మనము ప్రకాశించుటకు పిలువబడ్డాము!

ప్రభువైన యేసుక్రీస్తు ఈ విధముగా చెప్పాడు:

మీరు లోకమునకు వెలుగైయున్నారు- మత్తయి 5:14.

మీ పరిస్థితులు అనుకూలముగా మరియు ప్రతిది చక్కగా జరుగుచున్నప్పుడు మీరు లోకమునకు వెలుగు అని ప్రభువైన యేసుక్రీస్తు చెప్పలేదు అన్న విషయమును గమనించాలి.

పరిస్థితులు అనుకూలముగా ఉన్నప్పుడు మాత్రమే ప్రకాశించుటకు మనము పిలువబడలేదు.

ప్రతి కాలములో ప్రకాశించుటకు మనము పిలువబడ్డాము.

ఎప్పటికిని సంపూర్ణ కాలము ఉండకపోవచ్చును. ఎప్పటికిని సంపూర్ణ పరిస్థితి ఉండకపోవచ్చును. ఎప్పటికిని పూర్తిగా అనుకూలమైన వాతావరణము ఉండకపోవచ్చును.

అయినప్పటికీ ప్రకాశించుటకు మనము ప్రారంభము చేయకముందు చీకటి అదృశ్యమై పోవునట్లు చేసియుండుటకు దేవుడు మనలను పిలువలేదు.

చీకటియున్నప్పుడే ప్రకాశించుటకు మనము పిలువబడ్డాము.

యోహాను 3:19 మనకు జ్ఞాపకము చేయుచున్నదేమనగా తమ క్రియలు చెడ్డవైనందున మనుష్యులు వెలుగును ప్రేమింపక చీకటినే ప్రేమించిరి. కాబట్టి, వెలుగులో నడుచుకొనుటకు ఎన్నుకొనుట అనేది కొన్నిసార్లు మన చుట్టు ఉన్న లోకమునుండి మనలను వేరుగా చూపిస్తుంది.

ఇది ఎల్లప్పుడు ప్రజాదరణ పొందినదిగా ఉండకపోవచ్చును.

ఇది ఎల్లప్పుడు అర్థము కాకపోవచ్చును.

ఇది కొన్నిసార్లు మనలను అసౌకర్యమునకు గురి చేయవచ్చును.

అయితే మన చుట్టు ఉన్న చీకటికి సారూప్యము గలవారగుటకు మనము ఎప్పుడు పిలువబడలేదు.

మనము ప్రభువైన యేసుక్రీస్తు యొక్క వెలుగును మోసికొనిపోవుటకు పిలువబడలేదు.

చీకటిలో కలిసిపోవడము కాదు, వెలుగును ప్రసరింపజేయడమే మన పిలుపు.

## 4. దేవుడు చీకటినుండి వెలుగును వేరుచేశాడు- ప్రత్యేకపరచబడిన జీవితము!

ఆదికాండము 1:3-4 సెలవిచ్చునదేమనగా:

... దేవుడు వెలుగు కమ్మని పలుకగా వెలుగు కలిగెను. వెలుగు మంచిదైనట్టు దేవుడు చూచెను. దేవుడు వెలుగును చీకటిని వేరుపరచెను.

వరుసక్రమమును గమనించుము.

చీకటిలోనికి దేవుడు వెలుగును పలికాడు. తరువాత ఆయన చీకటినుండి వెలుగును వేరుచేశాడు.

ఇది ప్రతి విశ్వాసికి లోతైన వర్తమానమును ఇస్తుంది.

దేవుడు ప్రకాశించుటకు మాత్రమే మనలను పిలువలేదు, అయితే ప్రత్యేకపరచబడుటకు కూడ.

ఉద్దేశపూర్వకముగా మనము చీకటిని హత్తుకున్నట్లయితే మనము ప్రభావవంతముగా వెలుగును సూచించలేము.

ఖచ్చితముగా ప్రత్యేకత అనేది ఉండాలి.

ఖచ్చితముగా పరిశుద్ధత అనేది ఉండాలి.

మనము జీవించు విధానములో, మాట్లాడుటలో, ఆలోచించుటలో, పనిలో, ఇతరులతో వ్యవహరించుటలో, నిర్ణయములు తీసుకొనుటలో మరియు మన ప్రవర్తనలో కంటికి కనిపించే ప్రత్యేకత అనేది ఉండాలి.

మనము ఎవరికైతే ప్రతినిధులమో ఆయనను మన జీవితములు ప్రతిబింబించ చేయాలి.

యెషయా 42:6-7 అన్యజనులకు వెలుగుగా ఉండుటకు దేవుని పిల్లలు పిలువబడ్డారు.

మన స్వంత జీవిత సరిహద్దులలో మాత్రమే నిలిచియుండునట్టుగా వెలుగు మనకు అప్పగింపబడలేదు.

మన గృహములు వెలుగును అనుభవించాలి

మనము పనిచేయు స్థలములు వెలుగును అనుభవించాలి.

మన సంఘములు వెలుగును అనుభవించాలి.

## MAIN CHURCH PROGRAMMES

1. Prayer Service : 24 hours
2. **ECHO OF HIS CALL** - Monthly Magazines :English, Tamil, Malayalam, Telugu, Hindi, Kannada, Marathi, Gujarati, Bengali, Odiya, Nepali, Assamese, Punjabi, Urdu, Sinhala & Afrikaans.
3. **BIBLECOR -** Basic Bible Courses (English, Tamil & Hindi)
4. Theological Correspondence Courses: English & Tamil
5. Nehemiah Bible Colleges (Chepauk, Santhoshapuram & Velachery)
6. Branch Churches: Santhoshapuram, Balaji Nagar & Velachery
7. Great Commission Partners (Network of Pastors)
8. Training Programmes – Seminars & Retreats
9. Crusades
10. Literature Distribution and Follow Up
11. Gospel Printing Press - Publications
12. St. Paul's Matriculation School - Village English High School
13. Sunday Schools (Chepauk) : 10.30 a.m. Sunday & (Velachery, Balaji Nagar & Santhoshapuram) 3.00 p.m. Sunday
14. **Early Morning Service : 5.30 a.m. Sunday**
15. **Preliminary Service : 8.00 a.m. Sunday**
16. **Tamil Service : 8.30 a.m. Sunday**
17. **Children School : 11.00 a.m. Sunday**
18. **Youth Meeting : 11.00 a.m. Sunday**
19. **Elders for Christ Meeting : 11.00 a.m. Sunday**
20. **Fellowship Lunch : 01.00 p.m. Sunday**
21. **Telugu Service : 4.00 p.m. Sunday**
22. **Hindi Service : 5.00 p.m. Sunday**
23. **Tamil & English Service : 6.00 p.m. Sunday**
24. Feedback Time : 8.00 p.m. Sunday
25. Women's Prayer : 5.30 p.m. Wednesday
26. Men's Prayer : 7.00 p.m. Friday
27. Discipleship Meeting : 6.00 p.m. Saturday
28. House Meetings : 6.30 p.m. Tuesday & Thursday
29. Special Holy Communion : 6.00 a.m. 1st day of each month
30. Workers Meeting : 5.30 p.m. First Saturday
31. Parents' Prayer : 4.00 p.m. First Sunday
32. Night Prayer : 9.30 p.m. Third Friday
33. Fasting Prayer : 9:30 a.m. Second Saturday
34. Holy Communion : Second Sunday Service
35. Youth / Kid Prayer : 10.00 p.m. daily (over phone)
36. Staff Devotion : 9.00 a.m. daily
37. Office : 9.00 a.m. to 9.00 p.m. (except Sundays)

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాధ పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. "ECHO OF HIS CALL EDUCATIONAL TRUST" అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| **Account Name** | : | **ECHO OF HIS CALL EDUCATIONAL TRUST** |
| **Account Number** | : | **1023 2923 805** |
| **Bank Name** | : | **STATE BANK OF INDIA** |
| **Branch** | : | **TRIPLICANE, CHENNAI - 600 005** |
| **IFSC Code** | : | **SBIN 0000249** |
| **SWIFT Code** | : | **SBI NIN BB 455** |

మన పూర్వీకుల వెలుగును అనుభవించాలి
మన తరము వెలుగును అనుభవించాలి.

మనము మన వెలుగును దాచి ఉంచడానికి దేవుడు మన దీపములను వెలిగించలేదు. ప్రకాశించుటకు ఆయన మనలను పిలిచాడు.

## 5. వెలుగు కవచమును ధరించుకొనుము!

తుదకు, రోమా 13:12 మనకు శక్తివంతమైన సవాలును మనకు ఇస్తుంది:

రాత్రి చాలా గడచి పగలు సమీపముగా ఉన్నది గనుక మనము అంధకార క్రియలను విసర్జించి, తేజస్సంబంధమైన యుద్ధోపకరణములు ధరించుకొందము.

లేఖనము ఉపయోగించు భావను గమనించుము:

అంధకార క్రియలను విసర్జించుము.

తేజస్సంబంధమైన యుద్ధోపకరణములను ధరించుకొందము.

వెలుగు అనేది కేవలము మనము చూచునది మాత్రమే కాదు, మనము ధరించుకొని జీవించుటకు పిలువబడ్డాము.

యుద్ధోపకరణముల ధరించుట అనగా రాజీ పడకుండ నీతిని ఎన్నుకొనడము.

దాని అర్థమేమనగా,

- పాపము కంటే పరిశుద్ధతను ఎన్నుకొనుట
- మోసము కంటే సత్యమును ఎన్నుకొనుట
- ద్వేషము కంటే క్షమాపణను ఎన్నుకొనుట
- భయము కంటే విశ్వాసమును ఎన్నుకొనుట
- అనుకూలత కంటే విధేయతను ఎన్నుకొనుట
- ఈ లోకపు విలువలు మరియు మర్యాదల కంటే ప్రభువైన యేసుక్రీస్తును ఎన్నుకొనుట.

మనము తేజస్సంబంధమైన యుద్ధోపకరణములను ధరించినప్పుడు, అంధకార క్రియలకు వ్యతిరేకముగా స్థిరముగా నిలుచుటకు మనము బలపరచబడ్డాము.

## మీ వెలుగును ప్రకాశింపనియ్యుడి!

ప్రియులారా, నీతిమంతుని జీవితమును గురించి లేఖనము మనకు చక్కని వాగ్దానము ఇస్తుంది.



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

## తన సేవకులను ఎప్పటికిని మరువని గొప్ప దేవుడు!

అనేక ఇల్లులనుండి వ్యతిరేకతను ఎదుర్కొనడము అనేది తొలి దినములలో నాకు సాధారణముగా ఉండెను, నేను ప్రభువు పరిచర్యలో ఉన్న కారణముచేత నేను నా నివాసమును మరియు కార్యాలయమును మార్చవలసి యుండెను.

1978వ సంవత్సరములో, నేను చెన్నైలో ఒక చిన్న ఇంటిని అద్దెకు తీసుకున్నాను, యథావిధిగా నేను నా పాస్టరుగారైన జి. సుందరమ్ (అపోస్టలిక్ క్రిస్టియన్ అసెంబ్లీయందు ముఖ్యమైన పాస్టర్‌గారు) గారిని వచ్చి నేను ఇంటిలో నివాసము చేయుటకుముందు ఆశీర్వదించమని కోరాను. ఆయన తన సహకారియైనటువంటి, పాస్టర్ యమ్. కె. శ్యామ్ సుందరమ్ గారిని పంపించారు. ఈయన ఎంతో ప్రేమగలవారు మరియు గౌరవనీయులైన దేవుని సేవకుడు. ఈయన చెన్నైలోని అపోస్టలిక్ క్రిస్టియన్ అసెంబ్లీ యొక్క ప్రస్తుత పాస్టర్‌గారు.

ఆరోజు మేమిద్దరము ట్యాక్సీలో ప్రయాణము చేశాము. నేను కొంత ధనమును కలిగియుంటిని. ట్యాక్సీలో మేము ప్రారంభము చేసినప్పటి నుండి, పాస్టర్‌గారు తన కళ్లు మూసుకొని ప్రార్థన చేసుకొనుచు ఉండెను. అయితే మన ప్రయాణ ఖరీదును చూపించే మీటర్ బాక్స్‌ను నేను గమనించుచు ఉంటిని.

సమయము గడుచుకొలది, నా చేతిలో ఉన్న ధనమునకు చాలా దగ్గరగా మీటర్ బాక్స్‌లో ధనము చూపించబడినది. కొన్ని నిమిషములలో నా చేతిలో ఎంత ధనమైతే ఉన్నదో అంతే ధనమును మీటర్ బాక్స్ చూపించినది. మేము ఇంకా దూరము వెళ్లవలసి వచ్చినది. నా దగ్గర ఎటువంటి ధనము లేకుండ ఉండెను. నేను కలిగియున్న ధనము కంటే ఎక్కువగా మీటర్ బాక్స్ చూపించుచు ఉన్నది. వాహనము ముందుకు వెళితే నేను ఇబ్బందిలో పడిపోతానని నేను భయపడ్డాను. నా ప్రక్కన నేను సీనియర్ పాస్టర్‌ను కలిగియుంటిని. ఏమి చేయాలో నాకు తెలియులేదు. కాబట్టి నేను నా హృదయములో ఈ విధముగా మొఱ్ఱపెట్టాను. అయ్యో, నా ప్రభువా, ప్రియమైన తండ్రీ, నేను ఏమి చేయాలి? నా దగ్గర అదనపు ధనము లేదు. నాకు చెమటలు పట్టడము ప్రారంభమైనది. అయితే వాహనము వేగముగా వెళ్లుచున్నది.

తరువాత నేను మీటర్‌ను చూచినప్పుడు, నేను ఆశ్చర్యమునకు గురియయ్యాను ఎలయనగా అది నేను కలిగియున్న ధనము దగ్గరే ఇరుక్కుపోయి నిలిచిపోయినది. నా కళ్లు కన్నీళ్లతో నిండిపోయెను.

మేము ఇంటికి వచ్చాము. పాస్టర్‌గారికి ఈ విషయము ఎంతమాత్రమును తెలియదు. మేము ట్యాక్సీ దిగిన వెంటనే డ్రైవర్ చేతులను నేను పట్టుకొని అతనితో ఈ విధముగా చెప్పాను, ప్రియమైన సహోదరుడా, నేను జీవము కలిగిన దేవుని సేవకుడను, నా చేతిలో ఇంత ధనము మాత్రమే ఉన్నది. మీ మీటర్ దారిలో ఇరుక్కుపోయి నేను కలిగియున్న ధనమునే చూపించుచున్నది. నాకు ఒక గంట సమయమును ఇమ్ము, అప్పుడు నేను మేము ప్రయాణించిన దూరమునకు నీవు అడుగు ధనమును ఇస్తాను అని చెప్పాను. నా అతిథి, గౌరవనీయులైన పాస్టర్‌గారికి ఏమియు దయచేసి చెప్పవద్దు.

వెంటనే డ్రైవర్ నన్ను హత్తుకొని నేను కూడ దేవుని కుమారుడను అని చెప్పాడు. మీకు సహాయము చేయుటకు దేవుడు నాకు అవకాశమును ఇచ్చాడని నేను నా హృదయపూర్వకముగా విశ్వసించుచున్నాను. ఈ విధముగా చెప్పి నేను అతనికి ఇచ్చిన ధనమును తిరిగి నాకు ఇచ్చి, నా ప్రేమ పూర్వకమైన ఈ కానుకను అంగీకరించుమని నాతో చెప్పెను. మీరు మీ నూతన గృహములోనికి వెళ్లుచున్న సందర్భముగా మీరు పాలు కొనుక్కొని ధనమును మీ అక్కరల కొరకు ఉంచుమని చెప్పాడు. నేను ఆరాధించు దేవుడు మిమ్ములను కోటీశ్వరుడిగా మార్చునుగాక. అతడు ఈ విధముగా మాట్లాడి వెళ్లిపోయాడు. నా జీవితములో అతనిని మరల ఎన్నడును చూడలేదు.

నేను కొన్ని పాలను కొనుక్కొని పాస్టర్ మరియు నేను వాటిని నా నూతన గృహములో త్రాగుటలో ఆనందించాము. ఆరోజు పాస్టర్‌గారు పాడిన పాట ఇప్పటికీ నాకు జ్ఞాపకము ఉన్నది. అతడు పాట పాడుచుండగా నేను గట్టిగా ఏడ్వడము ప్రారంభము చేశాను. అతడు పాడటమును నిలిపి, సహోదరుడు, శ్యామ్, ఎందుకు నీవు ఈ విధముగా ఏడుస్తున్నావు? అని అడిగాడు. నేను అతనికి జరిగినదంతటిని చెప్పాను. అతడు కూడ కన్నీళ్లు విడిచాడు. అతడు నాతో, మీరు ఎందుకు చింతించారు? మీరు నన్ను అడిగినట్లయితే నేను మీకు ఇచ్చి ఉండేవాడినని తెలియదా? సరే. దేవుడు మీతో కూడ ఉన్నాడు. మీరు భయపడవద్దు. వేలమందికి ఉపయోగపడే విధముగా ఆయన నిన్ను సాధనముగా ఉపయోగించుకుంటాడు మరియు తనకు సాక్షిగా మరియు సేవకుడిగా మార్చుకుంటాడు. ఇట్లు ఆయన నన్ను ఆశీర్వదించి ఇంటిని విడిచి వెళ్లిపోయాడు. ఆ దినమున ఆ ఇంటిలో కేవలము మేమిద్దరము మాత్రమే ఉంటిని.

ప్రియమైన సహోదర, సహోదరీ, ఈ సంఘటన గురించి మీరు ఏమని తలంచుదురు? మీ అనుభవము ఏమిటి? మీ జీవితములో నా ప్రభువైన యేసుక్రీస్తు గొప్ప సూచకక్రియలను చేయును. ఆయనను మాత్రమే గట్టిగా పట్టుకొనుము!

******************

నీతిమంతుని వెలుగు తేజరిల్లును... సామెతలు 13:9

మనము వెలుగులో నడిచినప్పుడు మరియు మన జీవితములను రూపించుటకు ప్రభువైన యేసుక్రీస్తు యొక్క నీతిని మనము అనుమతించినప్పుడు, అత్యంత కష్టతరమైన పరిస్థితులలో కూడ మన ద్వారా తన వెలుగును ఆయన ప్రకాశింపజేయగలడు.

మీ జీవితము విలువైనది
మీ సాక్ష్యము విలువైనది
మీ ప్రార్థనలు విలువైనవి
మీ విధేయత విలువైనది
మీ నమ్మకత్వము విలువైనది
మీ కుటుంబము మీ వెలుగును అవసరమైయున్నది
మీ పరిసరాలు మీ వెలుగును అవసరమైయున్నది.

నీ సమాజము నీ వెలుగును అవసరమైయున్నది.
నీ సంఘము నీ వెలుగు యొక్క అవసరతను కలిగియున్నది.

సంఘ భవనము యొక్క ద్వారము ద్వార నడువని ప్రజలు కొందరు ఉందురు, అయినప్పటికి నీ జీవితము ద్వారా ప్రకాశించు వెలుగును వారు చూచి ప్రభువైన యేసుక్రీస్తును ఎదుర్కొందురు.

కావున్, నీ వెలుగును దాచియుంచవద్దు.
నీ విశ్వాసమును బట్టి క్షమాపణ అడుగవద్దు.
నీ సాక్ష్యమును నిశ్శబ్దపరచు కష్ట పరిస్థితులను అనుమతించవద్దు.
నీ వెలుగు ప్రాముఖ్యమైనది కాదని నమ్మించుటకు చీకటిని అనుమతించవద్దు.

నిరంతరము ప్రకాశించుము!

భారతదేశమంతట దీపావళి పండుగను జ్ఞాపకము చేసుకొని ఉత్సవము జరుపుకొనుచున్నారు, ఎంతో గొప్పదైన వెలుగును మనము జ్ఞాపకము చేసుకుందాము.
తాత్కాలికమైన వెలుగు కాదు.
ఆరిపోయే వెలుగుకాదు.
మనుష్య హస్తములతో తయారుచేయబడిన వెలుగు కాదు.

అయితే ప్రభువైన యేసుక్రీస్తును - లోకమునకు వెలుగు.
ఆయన మన చీకటిలోనికి అడుగుపెట్టారు
ఆయన మన కన్నులను తెరచారు.
ఆయన రక్షణను తీసుకొనివచ్చారు.
ఆయన పాపమును మరియు మరణమును ఓడించారు.
ప్రస్తుతము ఆయన మనలను పిలుచుచున్నారు:
మీరు లోకమునకు వెలుగైయున్నారు మత్తయి 5:14.
కావున్ మన హృదయములను మనము పరీక్షించుకుందాము మరియు మనలను మనము ప్రశ్నించుకుందాము:
ఏ చీకటిలో నేను ప్రకాశించాలని దేవుడు నన్ను పిలుస్తున్నాడు?
వెలుగుకు ఆధారముతో ఇప్పటికిని నేను సంబంధమును కలిగియున్నానా?
వెలుగునుండి వేరుచేయబడవలసినది నా జీవితములో ఏదైనా ఉన్నదా?
కష్ట సమయములలో కూడ ప్రకాశించుటకు నేను ఇష్టపడుచున్నానా?
నా జీవితము ద్వారా ప్రజలు యేసుక్రీస్తును చూడగలుగుచున్నారా?
ఈ రోజు, ఒక నిర్ణయమును తీసుకుందాము:
నేను ప్రకాశిస్తాను.
ప్రభువైన యేసుక్రీస్తుతో సంబంధము కలిగి నిలిచియుంటాను.
నేను వెలుగులో నడుస్తాను.
నేను అంధకార క్రియలను విసర్జించుదును.
నేను తేజస్సంబంధమైన యుద్ధోపకరణములను ధరించుకొందును.
నా కుటుంబములోనికి, నా సంఘములో, నేను పనిచేసే స్థలములో, నా సమాజములో లోకమునకు వెలుగైన యేసుక్రీస్తును నేను మోసుకొనిపోతాను.
ఏలయనగా చీకటి వెలుగు అధిగమించలేదు.
ప్రభువైన యేసుక్రీస్తు మనలో నిలిచినప్పుడు- ప్రకాశించుటకు మనము పిలువబడ్డాము!

నీకు వెలుగు వచ్చియున్నది, లేచి తేజరిల్లుము యెహోవా మహిమ నీమీద ఉదయించెను. - యెషయా 60:1

మనలో ప్రతి ఒక్కరి ద్వారా ప్రభువైన యేసుక్రీస్తు యొక్క వెలుగు తేజరిల్లునుగాక, నిరీక్షణ లేనివారికి నిరీక్షణ, విరిగిన మనస్సు గలవారికి స్వస్థత, రక్షణలేనివారికి రక్షణను తెలియజేయుటకు, ఆయన నామమునకు మహిమను మనము తీసుకొని వచ్చి వెలుగును ప్రకాశింపజేద్దాము.

ఆమేన్.

+++++++++++++++++

## 57వ వార్షికోత్సవ ఉత్సవము - ప్రత్యేక అతిథులు



సహోదరి. పద్మ ముదాలియర్, సహోదరి. జెబకుమారి డేవిడ్, మరియు సహోదరి. నీబా (గాయకురాలు) అనువారు ఈ దినములలో మా ప్రత్యేక అతిథులు.

కార్యక్రమములకు హాజరైనవారి విశ్వాసములను బలపరచుటకు మరియు క్షేమాభివృద్ధికలుగజేయుటకు దేవుడు వారిలో ప్రతి ఒక్కరిని వాడుకున్నాడు, అదే విధముగా మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ ఛానెల్ ద్వారా కార్యక్రమములను చూచిన వారిని కూడ దేవుడు ఆశీర్వదించాడు.

తన ప్రజలను ప్రోత్సహించుటకు మరియు ఆశీర్వదించుటకు సాధనములుగా వారిని ఉపయోగించుకున్నందుకు మేము దేవునికి కృతజ్ఞతలను తెలియజేయుచున్నాము.

## కావలయును



మా పరిచర్య టీమ్‌లో ప్రవేశించుటకు సమర్థత కలిగిన మరియు బాధ్యత కలిగినవారి కొరకు మేము చూచుచున్నాము.

1. కార్యాలయ సిబ్బంది మరియు నాయకులు

ధరఖాస్తు చేసుకొనేవారు కంప్యూటర్ సాహిత్యము మరియు ఇంగ్లీషు భాషమీద మంచి పట్టు కలిగి ఉండాలి.

2. కార్ డ్రైవర్లు

బాధ్యత కలిగిన మరియు అనుభవము కలిగిన డ్రైవర్లు కావలయును.

-----------------

3. సెక్యూరిటీ సిబ్బంది

నమ్మదగిన మరియు
విధులకు కావలసియున్నది.

ఆసక్తికలిగిన అభ్యర్థులు మీ బయోడేటాను క్రింది చిరునామాలకు పంపించగలరు:
వాట్సాప్: +91 98412 71858
E-mail: sam@echoofhiscall.org

"Egmore RMS Patrika Channel" RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## OUR BANK DETAILS:

***1. Bank : State Bank of India***

Branch : **Triplicane, Chennai-5**
Name : **S. Sam Selva Raj**
A/C No. : **1023 2934 679**
IFSC : **SBIN 00 00 249**
SWIFT CODE : **SBI NIN BB 455**

***2. Bank : ICICI Bank***

Branch : **Anna Salai, Chennai-6**
Name : **Echo of His Call**
A/C No. : **6038 0502 2319**
IFSC : **ICIC 000 6038**

***3. Bank : State Bank of India***

**(This Account is for Tax Exemption for Indians only )**

Branch : **Triplicane, Chennai-5**
Name : **Echo of His Call Educational Trust**
A/C No. : **1023 2923 805**
IFSC : **SBIN 00 00 249**

## OUR QR CODE:

ECHO OF HIS CALL

Scan to pay with any UPI app

**Google Pay: 98410 71858**
**PayPal : SAM SELVA RAJ**
*****
**E.mail : sam@echoofhiscall.org**

# ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ అంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-** **జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.org

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

**Regd. with the RNI under No . 63655/95**
**Licenced to post without pre-payment**
**Postal Regn. No. TN/CH (C) /193/24-26**
**Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26**
**Date of Publication: First week of every month**
**Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS Patrika Channel"**

on 6th OCTOBER , 2026

**If un-delivered please return to:**

**ECHO OF HIS CALL (TELUGU)**

**P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.**
**Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766**

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**